# ఆనందో  బ్రహ్మ

నెలనెలా నవ్వుల విందు

– సాయి బ్రహ్మానందం గొర్తి

## మేధావి

ఓ సారి రోదశి యాత్ర ముగించుకొచ్చిన ఒక అమెరికన్ తన సాధించినదానికి గర్వపడుతూ పక్కనే ఉన్న ఒక రష్యన్ శాస్త్రవేత్త వైపు తెరిగి, “నీకో విషయం తెలుసా? మా అమెరికన్లను మించిన మేధావులు ఈ ప్రపంచంలోనే ఉండరు. ఏదైనా కనుక్కోవాలంటే మా తరువాతే !“ అని అన్నాడు గర్వంగా. “దానిదేముంది. ప్రపంచంలో మిగతా దేశాల్లో కూడా మేధావులు ఉన్నారు.“ అన్నాడు రష్యన్. అమెరికన్‌కి కోపం వచ్చినా తమాయించుకొని, “ నేను నీతో అంగీకరించను. ఉదాహరణకి, చంద్రుడి మీద గురుత్వాకర్షణ శక్తి ఉండదు. అక్కడ ఇంకు పైనుండి కిందకు ప్రవహించక పెన్ను రాయదని తెలుసు కదా! మా అమెరికన్లు కొన్ని వేల మిలియన్ల డాలర్లు ఖర్చుబెట్టి ఒక పెన్ను కనుక్కున్నారు. అ పెన్ను భూమీద

రాస్తుంది. చంద్రుడి మీద రాస్తుంది. ఇది నిజంగా ఒక విజ్ఞా న పరిశోధనా విజయం" అని అన్నాడు.. "ఓస్ అంతేనా, మేం మొదటి సారి చంద్రుడిపై అడుగుపెట్టినపుడు అయిదు పేజీల ఒక ఉత్తరం రాసారు మా వాళ్ళు " అని తేలిగ్గా తీసి పారేసాడు. "అదెలా సాధ్యం?" అశ్చర్యపోయాడు అమెరికన్ ." ఏముంది! పెన్నుకి బదులు మేం పెన్సిల్ వాడాం" ఠక్కున జవాబిచ్చాడు రష్యన్ !

## కొంత



సుబ్బారావుకి సూటు కుట్టించుకోవాలని మనసేసింది. రేమండ్స్ షాప్ కెళ్ళి గుడ్డ కొనుకొచ్చాడు. ఓ టైలర్ దగ్గరకెళ్ళి, సూటు కుట్టమని అడిగాడు. కొలతలు తీసుకున్న తరువాత , గుడ్డ చాలదని కుట్టడం కుదరదని చెప్పాడు టైలర్! సుబ్బారావు ఇంకో టైలర్ దగ్గరకి పట్టు కెళ్ళాడు. అతను కొలతలు తీసుకొని, సుబ్బారావుకి రెండురోజుల తర్వాత సూటు కుట్టి ఇచ్చాడు. అ మర్నాడు సుబ్బారావు సూటు ధరించి మొదటి టైలర్ దగ్గరకెళ్ళి, " నువ్వు గుడ్డ చాలదన్నావు చూసావా, పక్క వీధిలో టైలర్ ఎంత బాగా కుట్టాడో ! " అని గొప్పగా చెప్పాడు. " ఓ అదా! పక్క వీధిలో టైలర్‌కి ఒక్కడే అబ్బాయి, నాకు ఇద్దరు.. !" చల్లగా చెప్పాడు టైలర్.

# బోనస్...



ఇండియా బంగ్లాదేశ్ క్రికెట్ మాచ్ జరుగుతోంది. బంగ్లాదేశ్ వాళ్ళు అతి కష్టం మీద రెండు రన్ల తేడాతో నెగ్గారు. మొత్తం సీరీసు 5-౦ స్కోరుతో ఇండియాని ఇంటికి పంపారు.

ఇండియన్ క్రికెట్ బోర్డ్ ఇది చూసి మండిపడింది. అసలు మనవాళ్ళు ఇంత దారుణంగా ఫెయిల్ అవ్వడానికి కారణం కనుక్కోమని ఒక కమిటీ వేసారు. కమిటీ అన్ని మాచ్‌లూ మరో సారి టీవిలో రీప్లే చూసి, ప్రతీ మాచ్ లోనూ ఒక్కడే బాట్స్ మెన్ ఆడుతున్నాడు. మిగతా అందరూ విఫలం అవుతున్నారు అని తేల్చారు. అందరూ బాగా ఆడేలా ఎలా చెయ్యడం అని క్రికెట్ బోర్డ్ ఒక నిపుణుల కమిటీ వేసింది. కమిటీసలహా ప్రకారం టీంకి ఒక ఫీల్డింగ్ కోచ్ , ఒక బాటింగ్ కోచ్, ఒక బౌలింగ్ కోచ్ ఇలా ఒక్కో విభాగానికి ఒక కోచ్ పెట్టారు. అంతే కాకుండా బాగా ఆడితే ఒక్కో ప్లేయర్‌కి బోనస్ ప్రకటించారు. మరలా వచ్చే సీరీస్ లో కూడా ఇండియాని చావ బాదుడు బాదింది బంగ్లాదేశ్ !

ఈ సారి బౌలింగ్ కోచ్, బాటింగ్ కోచ్ , ఫీల్డింగ్ కోచ్ అందరూ ఒకరిది తప్పంటే ఇంకొకరిదని కొట్టుకొని, చివరకి కేప్టెన్ సరిగ్గా చేయలేదని, అతని వల్లే టీం ఓడిపోయిందని అరోపించారు. ఇండియన్ క్రికెట్ బోర్డ్ కేప్టెన్‌ని తొలగించి ఓటమికి మూల కారణం కనుక్కొన్నందుకు ముగ్గురు కోచ్ లాకీ అదనపు బోనస్ లిచ్చి ఇంకో పదేళ్ళు కాంట్రాక్ట్ పెంచింది.

## స్పీడు



బంటి: మా నాన్న ఎంత ఫాస్ట్‌గా పరిగెడతాడో తెలుసా? చేతిలో పిస్టల్ పేలిస్తే గుండు కంటే ముందుగా టార్గట్ చేరుకుంటాడు.

టింకు: ఓస్ అంతేనా మా నాన్న చేతిలో పిస్టల్ పేలిస్తే రెప్ప పాటులో టార్గట్ చేరుకుంటాడు.

బంకు: మీ ఇద్దరికీ స్పీడు అంటే అస్సలు తెలీదు. మా నాన్న గవర్నమెంటు ఉద్యోగి. సాయంత్రం అయిదుకు పని ముగించి, మూడింటి కల్ల ఇంట్లో ఉంటాడు.

# పోలీసు చిత్రాలు



ఒకసారి పోలీసు డిపార్ట్‌మెంట్, సి ఐ డి వింగు, సి బి ఐ వాళ్ళు మేం గొప్పంటే మేం గొప్పని వాదించుకున్నారు. చివరకి ఇండియన్ జనరల్ అఫ్ పోలీసు అధికారి ముగ్గురికీ పరీక్ష పెట్టాడు. అడవిలోకి ఒక పిల్లి పిల్ల నొదిలి ఎవరు ముందు పట్టుకోస్తే వారు గొప్ప అని నిర్ణయిస్తాడు.

సీ బి ఐ వాళ్ళు అడవిలో రంగ ప్రవేశం చేసి, ముఖ్యమైన చోట్లలో ఒక కుక్కని పెడతారు. కనిపించిన ప్రతీ వాడినీ ఇంటరాగేట్ చేసి, అడవిలో ప్రతీ ఇంటినీ సోదా చేసి, చివరకి పిల్లులు అనేవి లేవు అంతరించి పోయాయని నిర్ధారిస్తారు.

సి ఐ డి వళ్ళూ అడవిలోకి వెళ్ళి వెతకడం ప్రారంభిస్తారు. రెండు వారాల పాటు రాత్రీ పగలూ కనిపించిన పుట్టా చెట్టూ గాలించి, ఒక్క క్లూ దొరక్క అడవికి నిప్పు పెట్టి అడవిని నాశనం చేస్తారు. పిల్లి ఎన్ కౌంటర్లో చచ్చిందని ప్రకటించి అడవి కాల్చడం వల్లే పిల్లిని చంప గలిగామని ప్రకటిస్తారు.

తమ వంతు వచ్చాక  పోలీసు డిపార్ట్‌మెంట్ అడవిలో కి వెళ్ళి, ఓ పందిని పట్టుకొని చావ బాది రెండు గంటల తర్వాత బయటకొచ్చి పందిని కొడుతూ తీసుకొస్తారు  ఆ పంది అరుస్తూ అంటుంది

" ఇహ కొట్టకండి, నేనే పిల్లిని ! నేనే పిల్లిని ! "



# ధైర్యం

ఓ సారి నేవీ చీఫ్ అర్మీ చీఫ్‌ని కలుస్తాడు. మిలటరీ కాంప్ అంతా పర్యవేక్షించాక "మీ నావికా సైనికులు ఎలా ఉన్నారు? " అని అడుగుతాడు

"మావాళ్ళా, చాలా ధైర్యవంతులు ! ఎంతటి కష్టమైన పనినైనా క్షణంలో చేసుకొస్తారు. " చెబుతాడు నేవీ చీఫ్.

"మా వాళ్ళు కూడా చాల ధైర్యవంతులు కావాలంటే చూద్దువుగాని రా !" అంటూ తీసుకెళతాడు.

అక్కడ ఉన్న ఒక సైనికుడ్ని పిలిచి - "దగ్గర్లో ఉన్న టాంకుని చేత్తో తోయమని చెబుతాడు. వెంటనే సైనికుడు అదిరిపడి " ఓరి వెధవా, నీకేమైనా పిచ్చి పట్టిందా? చేత్తో తోస్తే టాంకు కింద పడి చస్తాను రా! బుద్దున్న వెదవెవ్వడూ ఇలాంటి పని చేయడు. " అంటూ పారిపోతాడు. అర్మీ జనరల్, నేవీ జనరల్ వైపు తిరిగి " చూసావా ! మా వాళ్ళు ఎంత ధైర్యవంతులో ! అర్మీ జనరల్ ముందు ఇలా మాట్లాడానికి ఎంతో ధైర్యం కావాలి తెలుసా !" నవ్వుతూ చెప్పాడు.

నావల్ల కాదు  కాంపోడర్ నడిగి చూస్తా...